ఆంధ్రభూమి వివిధ వార్షికోత్సవ సంచిక

ఆదివారం 21-9-1975

వ్యవస్థ పరిణామ శిల్పం

"ఇప్పుడు మాకు నచ్చినట్టే నారాయణ రావు బావగారూ-"

"వీళ్ళు నచ్చితే సరిపోతుందేమిటోయ్ సూర్యం! మన శ్రీనివాస్‌కు నచ్చాలిగాని"

"మనకున్నచ్చిన తర్వాతనేగదా బావాయ్ శ్రీనివాస్‌ని తీసుకువచ్చింది...ఇక శ్రీనివాస్‌నుకూడా నచ్చింది."

"అంటే ఈ సంబంధం అన్నివిధాలా నచ్చిందంటావ్."

"అన్నివిధాలఅంటే బాబాయ్,అబ్బాయ్ కట్నంవిషయంలోతప్ప...మిగతా అన్ని విషయాల్లోను నాకు, మీకోడలికి, శ్రీనివాస్‌కి అందరికీ నచ్చినట్టే-"

"సూర్యనారాయణ బావగారూ, కట్నం విషయంలో మీరుకోరినదానికి ఏ మాత్రం కొదవుచెయ్యను. నాకుఉన్నవాళ్ళు ఇద్దరు వాళ్ళూ ఆడపిల్లలు. ఆడపిల్లలు ఎప్పటికైనా పుట్టిల్లు వదలిపెట్టి, పెట్టినిల్లు చేరవలసిందే. ఆ పెట్టినింట్లో వాళ్ళుహాయిగా కులాసాగా సుఖంగా పిల్లాపాపలతో కళకళ లాడుతూ ఉండడమే తండ్రిఅయిన కోరుకునేది. ఇప్పుడునేనూ అదే కోరుకుంటున్నాను. ఈ...మీరు అల్లుడికి నలభైవేల కట్నాన్ని ఆడిగినట్టు తెలిసింది. నాకు మొదట పన్నెండు ఎకరాల అన్నివుండి, ఎకరం పదివేలకు తక్కువ చెయ్యడు, అందులో రెండెకరాలు నా తిండి ఖర్చులకుంచుకుని, మిగతా పదకొండెకరాలను ఇదిరమ్మాయిలకి చెరో ఐదెకరాలు రాసిఇవ్వాలని నా సంకల్పం, మీరు కోరుకున్నదానికంటే ఇంకో పదివేలు అవసరంగానే ముట్టచెబుతాను. మొతంఐదెకరాలు మాగాణి. పిల్లపేర వ్రాయించి ఇస్తాను, బాలా!"

"అట్లా! బావగారిది ఎలాగైనా కుదరగలిగినగుండె. చూశావా బాబాయ్, మనం మగపెళ్ళి వాళ్ళమయినామనవింక మాటాడ నివ్వకుండా మనసోటివి తాళంవేసేశారు.

అంతా ఒక్కసారి మొద్దున నవ్వారు.

"అయితే ఇక అలస్యం ఎందుకు బావగారూ! తాంబూలాలు పుచ్చేసుకుందాం. ఇక లాంఛనాలంటారా...ఇవ్వటం పుచ్చుకోవడం మామూలే. ఈ...కానివ్వండి తతంగమంతా."

"అమ్మాయి నక్షత్రం కృత్తిక అన్నారు కదా. కృత్తికాపాదం పేషం...నవమి, అష్టమి, నవమి, ఏకాదశి...ఈ... ద్వాదశి గురువారం అయ్యింది. రాహుకాలం అంతరించింది. వర్జం వెళ్ళిపోయింది. నారాయణరావుగారూ. సూర్యనారాయణగారూ వచ్చేమాసం భాద్రపదం ద్వారకి గురువారంరాత్రి వన్నెండుగంటలకు. పదిహేడు గడియల, తొమ్మిది విపడియలకు ముహూర్తం లక్షణంగా కుదిరింది. అంటే పదహారవతేదీ త్రయోదశి శుక్రవారం బ్రహ్మాండమైన లగ్నం.

"అయితే అలస్యంఎందుకు వంతులు గారూ ఈ ముహూర్తమే కాయంచేసుకుందాం. ఏమంటారు నారాయణరావు బావగారూ-"

"మీమాటే నామాట"

"శుభస్య శీఘ్రం"

* * *

నారాయణరావుగారిది ఆ గ్రామంలో ఒకపిల్ల ఇమిందారీ హోదా. అతనికి పన్నిపయోగం కలిగినప్పటినుండే కూతుళ్ళు భారతి, శాంతి, లిరువురికీ అయనే తల్లీ కూడా అయ్యాడు. మానవులను సృష్టించే బ్రహ్మదేవుడికైనా పక్షపాత దృష్టి వుండేమోకాని, నారాయణరావుకుమాత్రం తనకూతుళ్ళ విషయంలో పాక్షికత్వంలేదు వాళ్ళిద్దరూ అంటే అతనికి అపరిమితమైన ప్రేమ, వాత్సల్యం.

పెరపిల్ల భారతికి సూర్యనారాయణ రావుగారి పెదకుమార్తె కెప్టెన్ శ్రీనివాస్"తో వివాహంనిశ్చయమైంది.ముహూర్తం పెట్టిన మరుదినంమంచే నారాయణరావుగారి కంగారు మరీఎక్కువైంది పెళ్ళిళ్ళు జరగవలసిన తనఇద్దరి కూతుళ్ళలోనూ ఒకకూతురుకు తను పెళ్ళిచేసి నృహిణిగా చక్కిదికి ఎంపలోతున్నాడని, దాన్ని ఒక రేడుకగా మహోత్సవంగా తనంగా జరిపించాలనే ఉద్దేశ్యంతో వివాహానికి ఆగిపోవాల్సిన, జరగవలసిన కార్యక్రమం. అలంకరణ పనులన్నీ అన్ని ముందుగానే శ్రద్ధగా ఆలోచించుకుని, కార్యక్రమాన్ని ఇంకా ఏర్పాటు చేస్తున్నాడు. చుట్టుపక్కలకు, మిత్రులకు ఆహ్వాన పత్రికలు ఎంపించాడు. దాంతో మరొక మాట్లాడి అద్వాన్సు ఇచ్చాడు రిసెప్షన్ పార్టీకి అరేంజ్‌మెంటు చేసి వుంచారు. పెళ్ళికావలసిన పట్టుచీరెలు కొత్తబట్టలు, బంగారు ఆభరణాలు అన్ని తీసుకున్నారు.

పెళ్ళి ముహూర్తం దగ్గరపడింది. రేపే ఆ శుభదినం. నారాయణరావు ఎంత కంగారులో వున్నాడో వీరే చెప్పాలా! ఇక, దాని విన్యాస్త జీవితానికి పనిరీ సోపానాలు నిర్మించుకుంటూ, బంగారు కలలుకంటూ. తన జీవిత భాగస్వామి తనను వడిలోనికి తీసుకునే సమయం ఎప్పుడు చేరువౌతుందా అని ఎదురు చూస్తున్న మాతన పదువు భారతికి ప్రతి నిమిషం ఒక యుగంలా గడుస్తోంది.

ఆ సాయంత్రం విరూపాక్షుడిలా వచ్చి ఊడిపడ్డాడు. పెళ్ళికి పేరయ్య -కం- పురోహితుడు నీలకంఠశాస్త్రి. అతనిఆగమనానికి నారాయణరావు స్వాగతంపలికి, ఉన్నాకాసనంలో కూచుండబెట్టి మజ్జిగ తెప్పించి ఇచ్చాడు. దాన్ని ఒక్కగుటకలో గొంతులో పోసుకుని, "ఇదిగో నారాయణరావుగారూ, ఇది వ్యవహారం. మీతో తాపీగాకూచుని కబుర్లు చెప్పుకోడానికి నాకు సమయంలేదు. అవతల పీటమీద చెప్పాలి. ఆ...ఆసలు విషయంలో కొద్దాం...నీలకంఠశాస్త్రివాక్యం

— నాగుమల్లి

ముగిసేలోపల నారాయణరావు చిన్నగా నవ్వుతూ "శాస్త్రిగారూ, పాతికేళ్ళుగా మనిద్దరం పాత స్నేహితులం. మీరుచెప్పబోయే విషయమేమిటో నేనూహించలేనను కుంటున్నారా, మీ దక్షిణ విషయంలో మీకు ఎంత ముడుతుందో దానికినేను రెట్టింపు ముట్టచెబుతాను. అవతల వేరే ఎన్ని పెళ్ళిళ్ళున్నా, ముందు మీ శిష్యురాలి పెళ్ళికి పురోహిత్యం చహించి, ఆ తర్వాత అక్కడిపని పెట్టుకోండి. కాదు కూడదుఅంటే మిమ్మల్ని ఈ క్షణం నుంచి ఇక్కడనుంచి కదలనివ్వను. రేపు పెళ్ళిచేసినతర్వాత ఇకమీరు ఇంటికి వెళ్ళేది. ఆ...శాస్త్రిగారూ, ఇంకోగ్లాసు చల్లని మజ్జిగ తెప్పించ మంటారా హాస్యధోరణిలో అన్నాడు. ఆ మాటలకు నీలకంఠశాస్త్రి నవ్వుముఖం పెట్టలేదు సరికదా. నుదుటిపుడిపున్న నామాల్నిమడుతలు బడేలట్టు చూస్తూ, "నారాయణరావు గారూ, నేనురాగానే ఇంతమర్యాద ఇచ్చి నన్ను తల్లారుకరిచారు. శ్రద్ధంతా పెట్టి వివరిస్తే చెప్పవలసిన నేడి పేడి మాటలు నేను మీకు చెప్పలేను. ఈ సమయంలో నేను త్రాగవలసింది చల్లనిమజ్జిగ కాదండీ. వేడివేడి ఇంత టీకాపాయం. అప్పుడు గాని, నేను మాట్లాడలేను. ఆ...మీ పరిహాసానికి. నా ప్రేలాపనను ఇది సమయం కాదుకాని నారాయణరావుగారూ. అసలు విషయం ఏమిటంటేమీ పిద్యుంకుడు సూర్యనారాయణగారు చేపట్టి తుది కార్యానికి పంపిన ఒకకోడ్డు మెస్సేజ్. అదేమిటంటే, అగ్రహారం వాస్తవ్యులు ఆదుర్లు రామమఖంగారు తమ జ్యేష్ఠ పుత్రికా రత్నం చిరంజీవి కనకాంబరంను చేసుకుంటే అరవైవేల కట్నం. ముప్పయి తులాల బంగారం ఒక చిన్నకారు ఇస్తామని అన్నారట. కాని, ఇంతసమయాన్ని సరదు పెళ్ళికొడుకుకు కుదిరిపోయిందికనుక. మనకాయమైన సంబంధాన్ని వదులుకోకూడదనే నేడు ధైర్యంతో మంచిమనసులో, తనకుమారుడు కోరిన ఆ ఒక్క చిన్నకారు మీరు ఇస్తానని ఒప్పుకుంటే...రేపు ఆ మాట ముళ్ళు మన భారతిమెడలో వెయ్యడం కాయం! అని వారు చెప్పమన్నారు.... తమకు అక్షరాలా వారు చెప్పినదాన్ని పరించేశాను. నా కర్తవ్యం నేను నెరవేర్చుతున్నాను. ఏదీ...ఇప్పుడు తెప్పించండి. ఆ గ్లాసు మజ్జిగ" అంటూ అంత వరకూలేని వికటాంగాలతో అభినయం చేసిన నీలకంఠశాస్త్రి కుర్చీలో తాపీగా కూర్చున్నాడు. ముఖానపట్టిన చెమటలు తుడుచుకుంటూ.

ఆ మాటలువిన్న నారాయణరావు అవాక్కై చూస్తూ, నిలుచుండిపోయాడు. ఉన్నట్టుండగా కళ్ళు తిరిగినే పెళ్ళిపెళ్ళిపోపాలో నీరసంగా కూలబడ్డాడు. పీడ మెట్ల మీద నిలబడి నీలకంఠశాస్త్రిలు చెబుతున్నది వింటున్న భారతి, శాంతి లిరువురూ కడుగు పరుగున వచ్చి కంగారుగా తండ్రికిరువైపుల చేరుకుని, "నాన్నా!" అప్యాయత ఒట్టులేగా పిలుస్తూ తుంటాలను నుదిపారు. కొక్కు పనిపలిపెట్టి, హడావిడిగా అక్కడికి కొచ్చి లేపులుకట్టుకుని నిలబడ్డారు. నారాయణరావు నీరసంగా భారత మీఖం లోనికి చూశాడు. "ఏమయ్యిందినాన్నా!" ఆర్తగా ప్రశ్నించింది భారతి. నారాయణరావు వోదుపిస్తే పీటో చెప్పబోతుంటే "నన్ను అడుగవమ్మా...నేను చెబుతాను. నీకు కాబోయే పెదబావకి ఒక చిన్నకారు కావాలట. ఇది వారి లాంఛన ప్రాయమైన కోరికట. కాదంటే, మన కంటె పేరే సంపన్నమైన సంబంధం కుదిరిందట. ఏమాలో శెల్యుతురమ్మని పన్నుమను పంపారు. "ముక్కు పోయిం దట్టంగా ముక్కుపుటాల్లోక పట్టిస్తూ, చెప్పాడు. నీలకంఠశాస్త్రి.

"కాయలు పనవాలా కాలాంటే గంటల్లోతేలిపోయే విషయాలేమిటిమహాప్రభూ

నేటి చైనా పరిస్థితి

చైనాలో మనకిపేళ చూడగానే కనిపించేంది. పిల్లల్లోనూ. పదిమంది తిరిగే చోటూ అధిక సంఖ్యలో తిరుగాడేస్థలాలు ఏదీనా కంటోన్మెంటులో లేముగదా అని పిస్తుంది తరుచు. మిలిటరీ. పోలీసు దళాలు ఒకదానికొకటి పల్లాపుగా రాత్రిం బగళ్ళు వీధుల్లో గస్తీ తిరుగుతుంటారు. చిరుసు ఏర్పరచిన పీపుల్స్ మిలిషియాను మావోవాద నాయకత్వంలోని తీవ్రవాదులు అధికారం. ప్రాభవం కోసం జరిగే పోరాటంలో తమకు వత్రానుగా ఉపయోగించుకొంటున్నారు. చైనీయుల సమాదారం ప్రకారం ఈ మిలిషియా సంఖ్య 20 మిలియన్లు.

పెకింగునే మాత్రం ఎరిగివున్న 'లోతుగా మాళిగలు తవ్వండి - ఆహారం దండిగా నిలవచెయ్యండి' అన్న మావో

డేవిడ్ కార్విల్

సినాదాన్ని బాగా అమలుజరుపుతున్నట్టు కనబడుతుంది. పాలా లోతుగా బాంబులకు తట్టుకునే షెల్టర్లు భూగర్భంలోనే మామూలు భూగర్భంలోనే కర్మాగారాలు, హాస్పిటళ్ళు అన్నీ నిర్మించబడుతున్నాయి. కి మొదటు 20 మిల్లర్ లోతున టామిలో ఒకనగరమే వెలిసింది. 1966లో నిర్మించిన మెట్రో దానికి ప్రధాన రహదారి. 80 లక్షల జనాభావున్న ఆ నగరంలో ట్రాన్స్‌పోర్టు సౌకర్యంగా ఆ మెట్రో ఆవసరం ఎంతో వున్నా నేటి పరిస్థితి దానిని అందుకోవం ఉపయోగించడంలేదు. ప్రధాన ప్రతిత్వ కార్యాలయాలూ పెద్ద పెద్ద పేలుడు కలుపుతూ సొరంగాలు తవ్వారు. వాటిని మెట్రోలో కలిపి మొత్తం నగరంలోకి రహదారులేర్పరిచారు.

మావో సేటుంగ్, తదితర అగ్రనాయకులూ నివసించే జుంగ్‌నన్‌హైలోపల్లపుతం మొత్తంలో పెద్ద పెద్దవి నిర్మాణంజరుగుతూంది. భవన నిర్మాణ పరికరాలకు పెదపెద గొదాములు నిర్మించారు. "యుద్ధంవస్తే ఉపయోగానికి" అని వానికి పెద పెద బోర్డులు కట్టారు.

నాలాలు, టెలిఫోన్, సర్కిను ప్రతి దాంట్లోను ప్రధాన నివసం యుద్ధం. అధికారులు బుద్ధిపూర్వకంగా ప్రజలలో రం పెరుగు, తయారుమధ్య పాగుతోంది. యుద్ధ మనస్తితి కల్పిస్తున్నారు. కార్మికులలో యుద్ధమనివార్యమనే భావం కలిగిస్తున్నారు.

క్రీడాపూజ కివ కళాశాలనాటి చిన్ స్నేహితుడు 'పావో చియా' 'సృహస్త్ర జనరక్షణ' సదతిపంటిది పేటలలో ప్రవేశ పెట్టారు. దీని ప్రకారం ప్రతి ఒక్కరూ వారానికోమాటు తమ ఇండ్లకు పెర అయినవారువద్ద ఇతరుల మాటలు కాని ఏం విన్నదీ చెప్పాలి. అప్పుడు ఆ యిండ్లలోని వారి 'సిద్ధాంత రోరణాల'ను ఆయన విప్లవ కమిటీకి చెప్తారు. వారు కర్తవ్యం నిర్ణయిస్తారు.

ఉద్యానంతులయిన యువతీ యువకుల్ని నగరాలనుంచి గ్రామసీమలకు పంపి, స్థిరనివాసం పెట్టించడం మావోవాద జీవిత పంథాలో ఒక భాగం అయింది. 1966 'సాంస్కృతిక విప్లవం' తర్వాత రమారమి 40 మిలియన్ల వంటిని ఈవిధంగా పంపేశారు. వీరంతా ప్రధానంగా పర్వత ప్రాంత ప్రదేశాలకు ప్రవాసం పంపబడ్డారు.

'గ్రామాలకు పంపడం' క్రమ పునరుద్ధరణ' పెదలుతలో మావోవాదులు యువకులు, మేధావులు, కార్మికులు, ఉద్యోగుల్ని తమ స్వాధీనంలో వుంచుకొంటున్నారు. ఇవి అధికారులకు, యువకులకు మధ్య తీవ్ర పర్వతాలకు దారి తీస్తుంది.

దీనికి తోడు 'పునరుద్ధరణ' కాలవ్యవధి తీరి ఎందరో నగరాలకు తిరిగి వస్తున్నారు. వీరికి ప్రతికవానికి వారిలేదు ఆహారం ఇతర వసతులు కొనుక్కునేందుకు వారికి కార్డులిస్తారు. అవి లేకుంటే తిండి దొరకదు. పరిస్థితి ఏ రోజు తనంలోనో ప్రతికవసరి పస్తూంది. ఈ నేరాల సంఖ్య ఇప్పుడు చాలా ఎక్కువగా వుండి ఒక సాంఘిక సమస్యగా తయారయింది.

నేను మూసినంతవరకు మాలో అనంతంగా తెల్సున్న రాజకీయోద్యమాలకు జైన ప్రజ విముక్తి వున్నాడు. చాలా వుంది 'సాంస్కృతిక విప్లవం' పేరు వింటే వణికిపోతాడు.

మొదటిసారి చైనాలో ప్రతుకు నిరంతర యుద్ధం అధికారులు బుద్ధిపూర్వకంగా ప్రజలలో రం పెరుగు, తయారుమధ్య పాగుతోంది.

మాటలు బియ్యంగా మారితే...!

ప్రపంచంలో 46 కోట్ల మంది ప్రజలు ఆహార కొరతమూలంగా మృత్యువాతపడే ప్రమాదం వున్నదని ప్రపంచ ఆహార వ్యవసాయ సంస్థ అధిపతి ఇటీవల చేసిన హెచ్చరిక ఎంతో ఆందోళన కలిగిస్తుందనడంలో సందేహంలేదు ఈఆహార కొరత ముఖ్యంగా ఉత్తర ఆఫ్రికా, ఆగ్నేయాసియాలోని 85 దేశాల్లో చాలాతీవ్రంగా వున్నట్టు ఆయన పేర్కొన్నారు. గత సంవత్సరం స్థాయితో పోల్చిచూస్తే ఈ ఏడాది ఆహార ధాన్యాల విల్పత్తి కూడా చాలా తక్కువగా వున్నాయట.

ప్రతి ఏటా 25 మిలియన్ల మంది ఆహార కొరత మూలంగా ప్రాణాలు కోల్పోతున్నట్టు. మరో 500 మిలియన్ల మందికి సరైన పోషక ఆహారం లభించడంలేదనీ ఇటీవల ఐక్యరాజ్యసమితి అంచనాల్లో వెల్లడైంది. ఈ సంఖ్య 1000 మిలియన్ల వరకూ వుంటుందని మరికొంత మంది నిపుణుల అంచనా.

సంవత్సరంలోపు వయస్సుగల పిల్లల్లో అకరి చావులు చాలాఎక్కువగా వున్నాయి. ఐక్యరాజ్యసమితి వివరాల ప్రకారం ఆఫ్రికాలో ప్రతి 100 మంది శిశువుల్లో 27

పి. సూర్యమోహన్

మంది, భారతదేశంలో ప్రతి వందమంది 22 మంది పిల్లలు మృత్యువాత పడుతున్నారు. సరైన పోషక ఆహారం లభించకపోవడంవల్ల ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాల్లోని లక్షలాది పిల్లల్లో సరైన పెరుగుదల లేదు. ఆహార కొరతమూలంగా చనిపోయినపిల్లల మెదడు పరిమాణం మామూలు పెరుగుదల వున్న పిల్లల మెదడుకన్నా చాలా తక్కువగా ఉన్నట్టు పరిశోధనలో వెల్లడైంది.

ఆహార కొరత పరిస్థితి ఇంత తీవ్రంగా వున్నా ఆందోళన చెందనవసరం లేదనీ ఈ భూమిమీదవున్న ప్రజలందరికి సరిపడే ఆహారం లభించగలదనీ కొంత మంది శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. దీనికి చేయవలసిందల్లా ఉత్పత్తి పదతుల్లోనూ, మానవుని మానసిక దృక్పథంలోనూమార్పు తీసుకురావడమేనని వారి అభిప్రాయం. వ్యవసాయాన్ని పారిశ్రామికపరంతం చేయాలి. ప్రకృతిని ఒక గోడౌన్‌లా భావించడం కాకుండా, ఒక సహజసిద్ధమైన ఫ్యాక్టరీలా భావించి ఉత్పత్తుల్ని పెంచడానికి తగిన దర్యాప్తు చేపట్టాలి.

సమూలమైనసామాజిక, ఆర్థికమార్పులు తీసుకురావడం ద్వారానూ, పరిశ్రమల్ని వ్యవసాయాన్ని అభివృద్ధిచేయడంద్వారానూ వర్తమాన దేశాల్లో ఆహార కొరతను నివారించవచ్చు. ఆహార సమస్య పరిష్కరించడానికి, ఆర్థికాభివృద్ధి పెరుగునట్టు డానికి ప్రపంచ రాజకీయ వాతావరణం సుముఖంగా వుండాలి. యూపత్ ప్రపంచంలో శాంతిభద్రతలు నెట్టుపయి, పరాయీకరణ నెలకొని, దేశాలు ఇచ్చికంగా తమ సైనికబడ్జెట్‌లలో కోతవిధించుకుంటే ఆహార సమస్య చాలా వరకు పరిష్కారం కాగలదు.

1961లో ప్రపంచంలో మనం 3000 మిలియన్‌ల మంది వున్నాం. ఇప్పుడు మన ప్రపంచ జనాభా 4 వేల మిలియన్‌లకు పైగా వుంది. ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాలలో ఒక్క 1971లో జనాభా 65 మిలియన్‌లు హెచ్చుకాగా మిగతా ప్రపంచంలో 11 మిలియన్‌ల మంది మాత్రమే పెరిగారు.

వర్తమానదేశాల్లో వున్న జనాభా సమస్యే నేటి ఆహార సంక్షోభానికి కారణమనీ ప్రపంచంలో నాలుగోవంతు జనాభా ఆకలితోటి, వత్రైవ పోషకాహారం లేక బాధపడుతున్నారు కనుక ప్రపంచంలో జనాభా ఎక్కువ పెరిపోయారు అని చెప్పవల్సి వస్తే ప్రపంచంలో అధిక జనాభా తప్పనిసరిఅని ఇది నిరంతరం కొనసాగుతుందని 200 ఏళ్ళ క్రితమే థామస్ మాల్థస్ తోస్యం చెప్పారు. కాని ఇది తప్పనిసరికాదనీ, సామాజికవ్యవస్థనుబట్టి ఆధారపడివుంటుం దని కారల్ మార్క్స్ పేర్కొన్నారు.

రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ప్రపంచంలో జనాభా పెరుగుదలనుమించి ఆహారోత్పత్తి పెరిగింది. కాని ఇది అన్ని పరాలకు సరిపడలేదు. సంవన్న దేశాల్లో జనాభా పెరుగుదల తక్కువగా వుండి, ఆహారోత్పత్తి అవసరాలకు మించి వుంది.

కాని వర్తమాన దేశాల్లో ఆహారోత్పత్తి జనాభా పెరుగుదలకి అనుగుణంగా లేదు. తలసరి ఆహారోత్పత్తిపెరుగుదల నున్నాకు మించి లేదు.

వలస పాలనలోవున్న దేశాల్లో ఈ ఆహార కొరత ఎక్కువగా కనిపిస్తుంది. ప్రకృతి వనరుల్ని వృధాచేయడం, ముందుగా అర్థంపెట్టడం, రవాణా పాడి గ్రామిక సౌకర్యాలు లేకపోవడమే ఆహార కొరతకు కారణం. వర్తమాన దేశాల్లో పెట్టుబడులకు తగినంత ధనం వుండదు. కాస్త్రవేత్తల "సాంకేతిక పరిజ్ఞానాలు వ్యవసాయ సమస్యల కొరకు ఎదురుచూస్తూ వుంటాయి. ఆఫ్రికాలో సాగుకి లాయికి అయిన భూమి పట్టాలు యూరపీ వారిగా ఒక దేశాలలోకన్న తలసరి సాగు రెట్టు ఎక్కువగా వుంది. ఉదాహరణకి. ప్రకృతి సంపద రెట్టుపెరిగింత వుంది. దాని ఉత్పత్తి ఎలాపెరిగి ఉపయోగించుకుంటున్నవి అతి స్వల్పం.

వర్తమాన దేశాల్లో వ్యవసాయాన్ని అభివృద్ధి చేయవల్సినని 'హరిత విప్లవం' తలపు చేసింది. అధిక దిగుబడి రకాల విత్తనాలు కొనుగోలు చేయగలరు కాని ఇవన్నీ సామాన్య రైతులకు అందుబాటులో లేవు.

పశ్చిమదేశాలకు చెల్లించవలసిన అధిక వడ్డీల మూలంగా వర్తమానదేశాల "నవ్య విప్లవా"కి తగిన నిధుల సేకరణయిందలేక పోతున్నాయి. దీనిమూలంగా తృతీయ ప్రపంచంలో తలసరి ఆహార ధాన్యాల ఉత్పత్తి 1961-65 స్థాయికన్న తక్కువగా వుంది.

లౌకికీయ, సాంకేతిక విప్లవంద్వారానే ఆకలికోర్పుల్ని దూరంచేసి నవ్యవిప్లవం సజావుపడేటట్టు చేయడం సామాజిక ఆర్థికాభివృద్ధి లేకపోతే మరొకమాటలో చెప్పాలంటే మానసికంగా అమలుజరిపనిదే. వ్యవసాయంలో సమూలమైన మార్పులు తీసుకురానిదే నవ్యవిప్లవం సఫలమయ్యేదికాదు.

ఇందుకు అందుతున్న సహాయాన్ని ఇదివరలో తమపట్ల జరిగిన అన్యాయాలకు నష్టపరిహారంగానే దాతృత్వముకాని ఇచ్చేటో "కర్మంగా" మాత్రం భావించరాదు ఇందులోనే ఇటీవలమేమోజరిగిన. ఐక్యరాజ్యసమితి ఆహార సదస్సులోనే వర్తమాన దేశాల ప్రతినిధులు పేర్కొన్నారు.

అమెరికా గతపదినంవత్సరాలకాలంలో వర్తమానదేశాలకి 70 శాతం ఆహార ధాన్యాల సహాయం చేసింది. కాని అంతకంటికూడా ఈసహాయపూపాయితగ్గుతున్నట్టు సహాయం అందించడంలో రాజకీయ పరమైన పరిణతులు పరిస్థితుల్లో పెట్టబడ్డ తోంది. రోమ్‌లో జరిగిన మహాసభలో కూడా అనేక తృతీయ ప్రపంచదేశాలప్రతినిధులుకూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

ఆహార, వ్యవసాయ మహాసభల్లోచేసిన ప్రసంగాల్లోనిమాటలు నియ్యంకింపు, గోధుమలకింపు, మొక్కజొన్నలకింద మారితే ఎంత బాగుండునూ అన్నట్టు, అ న్నట్టు. ఆహారసమస్య వుందనిఅని ఒకపాశ్చాత్య విలేకరి వ్యాఖ్యానించారు. ఇది హాస్యమే కాని ఇందులో నిజంలేకపోలేదు. ఆకలితో ఒక్కడే ఒక్కపరివారం వుంది-అది ఆహారం అధిక ఆహారోత్పత్తికి అన్ని దేశాలూ కృషిచేయాలి.

ఇదీ సినిమా కథ!

సుబ్బారావు అన్నిసినిమాలు చూస్తాడు. పబ్లిక్ రిలీజ్‌లోమాడకపోతే, షెకండ్ రిలీజ్‌లో చూస్తాడు. అప్పుడుకూడా మాడలేని పరిస్థితులలో మార్నింగ్‌షోలు చూస్తాడు. అప్పుడూ మిస్ అయితే ఏదైనా ఫీల్‌షోగానైనా చూస్తాడు. అయితే సుబ్బారావు గొప్ప సహృదయుడు ఇలా అనడానికి వైర్యం ఎక్కడనుంచి వచ్చిందమ్మా. ఈ మాటమన్న కాలంలో. ఈరోజుమనుష్యులు ఇలా మాట్లాడితే ఇది సువ్వన్నాపని అనరమ్మా-మన వంశాన్ని, మంచిమర్యాదను అంటారు. నీకు తెలిసినవిషయాలు, సమస్యలు నాకు అర్థంకాకపోవుకోకు. అయినా సినిమా పరిస్థితులనదిగమించి మనంఒక్క అడుగు ముందుకువేస్తే అది మన మన ముక్క మంచిదైనా సమాజంలో తప్పుగా పరిగణిస్తుంది. నీకు తెలియదమ్మా-సుబ్బా

(మిగతా 5వ పేజీలో)

శ్రీమతి సీతాప్రసాద్

ఉంటే చూసేం ప్రతి సినిమా బాగుందుంటాడు. మొదట్లో అంతా కామెంట్సు సినిమా స్నేహితులు కొందరు సినిమాలుచూసే వారు (తరువాత నా నా చీవాట్లు పెట్టేవారనే పనియం ప్రస్తుతం అప్రస్తుతం కాబట్టి చెప్పటంలేదు.) మొట్టమొదటి సినిమా లోజాన్ మొదటి అంకం మొదటి సీనుల్వేవను సుబ్బారావుదే (ఇది కాలేజీలో తడువుకునేటప్పటి సంగతి అనుకోండి!) తరువాత సుబ్బారావు వీరుదలైన ప్రతి చిత్రాన్ని ఆ సంవత్సరాంతంలోగా చూశాలనే నియమం పెట్టుకున్నది అంటే ఒక సంవత్సరంలో వి డుదల అయిన చిత్రాల్ని సుబ్బారావు తన వీలును బట్టి చూస్తాడు మొత్తం మీద.

ఒక్కసారి సుబ్బారావు వ్యక్తిగత విషయాలు కొన్ని చెప్పాలి. (ఎందుకంటే సుబ్బారావు అనగా ఎవరో మీకు తెలియాలికదా) సుబ్బారావు ఓ జమీందారీ వంశంలో పుట్టాడు. (జమీందారీవంశంలో పుట్టడం అతని తప్పు కాదనుకోండి) పెద్దింట్లో పుట్టిన వాళ్ళకు పెద్ద పెదలలవాట్లు ఉంటాయి. అంటారు. కాని సుబ్బారావుకు సినిమాలు చూడటం తప్ప మరో దుర్వ్యసనంలేదు. ప్రకృతిలో సుబ్బలక్ష్మి శ్రీమతి కెండు టెలిగ్రాము మనియార్డరు పంపించి మానుకోబట్టి వెనక్కి తిరిగి రావల్సి వచ్చింపబడింది!) "వాల్ పోస్టర్లు పాడుచేయటానికి ఎన్ని పదతులున్నాయి" అనే విషయంపై ఓసమగ్ర వ్యాసం వ్రాస్తున్న పనియం మీకు చెప్పలేదు. సారీ!

సుబ్బారావు ఇంటికి వచ్చేటప్పటికి రణరంగంగా మారిపోయింది ఇల్లు. తన కున్న పుత్రరత్నాలు ఇరదు (చిన్నవాళ్ళే పాపం!) స్వంత అభిమాన సంఘాలు పెట్టుకున్నారు. ఇదరికీ ఒక్క క్షణం పడటంలేదు.....సుబ్బారావు శ్రీ మతి రాజీయ్యలేకపోతుంది. సుబ్బారావును చూసి వాళ్ళు అల్లాడికంగా యుద్ధాన్ని పరమందారు గుడ్డలో మెల్ల!

శ్రీ సుబ్బారావు కొన్నాళ్ళపాటు ఎక్కడకు వెళ్ళకుండా ఇంటిపట్టున ఉన్నాడు. శ్రీమతిమాత సంతోషించింది. ఒక్కడ గా మంచిమంచి పదహారాలు వండివెడుతుంది. ఒక అమావాస్య రోజున ఉన్నట్టుండి కొంత డబ్బుతో అకస్మాత్తుగా మద్రాసుచెక్కేశాడు. సుబ్బారావు శ్రీమతి ఆశ్చర్యపడలేదు. మద్రాసుపోయినసుబ్బారావు ప్రసిద్ధ హాస్యనటులను, అగ్రనటులను కలిసివస్తున్నాడు. బాలియర్ ఆర్టిస్టుల కష్టసుఖాలు తెలిసికున్నాడు. ప్రసిద్ధ పెద్ద కులను పరామర్శించినట్టు మాట్లాడి వచ్చాడు. ఏనటి ఎప్పుడు ఇంటికివస్తుందో, ఎన్ని గంటలకు షూటింగ్‌కు వెళుతుందో, సుక్కపిల్లలెన్ని ఉన్నాయో రాసుకున్నాడు. (స్థలాభావంచేత అతనిసర్వే పూర్తిగా రాయలేకపోతున్నామ క్షమించాలి.) మొతంమీద 500 పేజీలు ఉన్నదాన్ని అయారుచేసికున్నాడు ఓ ఐదుగంటల్లో

(మిగతా 5వ పేజీలో)

గ్లాక్సోస్-డి మీకు తక్షణ శక్తిని ఇస్తుంది!

మెదడు, శరీరంలోని అలసటనంతా తక్షణం అణచివేస్తుంది.
ఈ శక్తి పిల్లలకి గ్లాక్సోడ్ ద్వారా పాలిగా అందుతుంది.
అన్ని అమ్మే గ్లాక్సోడ్ గ్లాక్సోస్-డి ద్వారా శక్తి చేకూరుతుంది. తక్కువ ధరకే అధిక పోషకాలు అందించే శక్తి ఇందులోంది. తరుణపిల్లల గ్లాక్సోస్-డి పిల్లలో, బలో, కాపిలో, పన్నీరుకలో రెండు రకాలుగా లభిస్తే తీసుకోవచ్చును.

శరీరాన్ని నిటారుగా కట్టివుంచం చేస్తుంది.

గ్లాక్సోస్-డి® గ్లాక్సోవారి వస్తువు

ACP/GL/327ta

ఈవారం గ్రహబలం

21-9-75 నుండి 27-9-75 వరకు

ప్రొఫెసర్ మూర్తి, ఎం. ఎ. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రాలజీ, 1-8-1118/20, దయానందనగర్, విద్యానగర్, హైదరాబాద్-44.

గ్రహస్థితి

కుజ, కేతువులు వృషభంలో. శని కర్కాటకంలో7, శుక్రుడు సింహంలో, రవి 22 వరకు బుధుడు, కన్యలో, బుధుడు 22 నుండి తులలో రాహువు వృశ్చికంలో చంద్రుడు మీన మేష వృషభాల్లో

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక.ఏప్రిల్ 15 మే 14మధ్య పుట్టినవారికి)

మంగళ బుధవారాలు మీకు అన్ని విధాలా అనుకూలమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయగల్గుతాయి. ఈనమయంలో మీరు తలపెట్టుకున్న కార్యక్రమాలు చాలా భాగం విజయవంతం అవుతాయి. ఈవిషయంలో ఉన్నతస్థాయిగల మీ మిత్రుల సహాయసహకారాలు మీకుతప్పకలభిస్తాయి కాని మీరు మీఆశయానికి నిర్విరామంగా కృషిచేయక తప్పదు. మీ ఆర్థికపరిస్థితి సర్వసాధారణంగా మీకు సంతృప్తినీయగలదిగానే ఉంటుంది. కాని ఆదాయానికి మించి ఖర్చులు ఎదురుచూస్తూ ఉండటం వల్ల అవసరాలకు డబ్బును సర్దుబాటుచేసుకొనడం కొంచెం కష్టంగా ఇబ్బందికావచ్చు. సాహిత్య కళారంగాలలో మీ ప్రతిభకు రాణింపు ఏర్పడుతుంది. సభలలో సమావేశాలలో పాల్గొంటారు. ఉద్యోగాలలో అభివృద్ధికై చేస్తున్న ప్రయత్నాలు కలసి వస్తాయి.

వృషభం

(కృత్తిక, 2,3,4, రోహిణి, మృగశిర 1,2 మే 15 జూలై 14మధ్యపుట్టినవారికి)

ఈవారం వర్తిస్థితులు గతవారంకంటె మెరుగుగా ఉంటాయని ఆశించవచ్చు ఈ వారమంతా మీచేతికి ఏదోరీతిగా డబ్బు అందుతూనే ఉంటుంది ఖర్చులుహెచ్చుగా ఉన్నా ఏకాంత మైత్రాస్పదయిన మీరు మీ భవిష్యత్ అవసరాలకై నిలువ చేసుకొన గల్గుతారు. మీరు తలపెట్టుకున్న కార్యక్రమాలు కొన్ని కాలాన్తరిక అవరోధాలు తప్పకపోయినా మీరు ఎట్టువలతో పనిచేసి వాటిని విజయవంతం చేయగల్గుతారు. ఉద్యోగాలలో ఉన్నవారు తమ వాక్చాతుర్యంతో పైఅధికారుల మెప్పును పొంద గల్గుతారు. వృత్తివ్యాపారాలలో అభివృద్ధికరమైన మార్పులువస్తాయి. కుటుంబంలో సంతోషకరమైన సంఘటనలుఎదురౌతాయి కొంతకాలంగా మీకు దూరంగా ఉంటూ వచ్చిన బంధువర్గం ఇప్పుడు తమంతట తామే మీవద్దకువచ్చి తప తప్పుల క్షమాపణను అర్థిస్తారు. రాజకీయ నాయకులకు సమాజంలో గౌరవం పెరుగుతుంది.

మిథునం

(మృగశిర 3, 4 ఆర్ద్ర, పునర్వసు 1,2,3 జూన్ 15 జూలై 14 మధ్య పుట్టిన వారికి)

కొన్నివిషయాలలో శ్రమ, అసౌకర్యం అనంతృప్తి తప్పకపోయినా మరికొన్నివిషయాలు మీకుఅనుకూలంగా పరిష్కారం కావడంతో మీమనస్సుకు శాంతిలభిస్తుంది మీరుతలపెట్టుకున్న కార్యక్రమాలు కొన్ని అయినా తప్పక విజయవంతం అవుతాయి. అయితే ఈవిషయంలో మీ ఆత్మవిశ్వాసమే మిమ్మల్ని ముందుకు నడపగల్గుతుంది. ఇతరుల సహాయంపై ప్రస్తుతంలో ఆధారపడి ప్రయోజనంఉండదు. మీఆర్థికస్థితిఈ వారంలో మీకు సామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయగల్గుతుంది. ఈ వారమంతా ఏదోరీతిగా మీచేతికి డబ్బు అందుతూనేఉన్నా అది ఎక్కువమొత్తాలలో లేక పోవడంవల్ల మీరేమాత్రమూ నిలువచేసుకొనలేకుండకపోవచ్చు.విశ్రాంతిలేకుండా పనిచేయవలసి యుండటంవల్ల మీ ఆరోగ్యంలో కొంతలోపం కల్గుతుంది.

కర్కాటకం

(పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష జూలై 15 ఆగస్టు మధ్య పుట్టిన వారికి)

మీ ప్రయత్నాలకు అదిలో కొన్ని అవరోధాలు ఏర్పడినా మీరేమి చింతింతవలసిన పనిలేదు. ఎట్టి సంకోచము లేకుండా ఆత్మ విశ్వాసంతో ముందుకుసాగండి. మీ కార్యక్రమాలన్నీ వాటి అంతట అవే మీకు విజయాన్ని చేకూర్చి పెడతాయి. మీకుదూరంగా ఉంటున్నఉన్నతాధికారులు సైతం మీ ధైర్యానికి ఆశ్చర్యపడి మీకు తమంతటతామే తోడ్పడతారు. ఉద్యోగాలలో అభివృద్ధికై చేస్తున్న ప్రయత్నాలు విజయవంతం అవుతాయి. వృత్తి వ్యాపారాలలో ఇంతకాలమూ ఉన్న అవరోధాలు తొలగిపోయి మీకు విజయం లభిస్తుంది. రాజకీయ నాయకులు సమాజంలో తమ పలుకుబడిని పెంచుకొనగల్గుతారు. ఆర్థిక స్థితి సంతృప్తినీయగలదిగానే ఉంటుందని చెప్పవచ్చు.

సింహం

(మఘ, పుబ్బ, ఉత్తర 1, ఆగస్టు 15 సెప్టెంబరు 14 మధ్యపుట్టిన వారికి)

శుక్ర శనివారాలు మాత్రమే మీకుఅనుకూలమైన వాతావరణాన్ని ఏర్పాటుచేయగలుతాయి. మిగతాదినాలు మీకంతగా ప్రయోజనాన్ని కలిగించకపోవచ్చు. పరిస్థితులు మీకుఅనుకూలించనందులేదనినిస్పృహ చెందడంవల్ల లాభంలేదు. నిగ్రహంతో ధైర్యంతో ముందుకుసాగాలి. ప్రపంచ రీతులను సరిగా గుర్తెరిగి వ్యవహరిస్తూ వ్యతిరేక పరిస్థితులను సైతం నిరిపాయకరంగా మలిచేందుకు హామీలుచేసుకోవాలి మీఆరోగ్యం విషయంలో మీరు చాలా జాగ్రత్త తీసుకోవలసి యుంటుంది. అవసరమైన ఆలోచనలకూ, చింతలకూ మనస్సులో జాగీయక, పరిస్థితులతో రాజీపడి చేతికి లభించినంతమేరకు అందిపుచ్చుకుంటూ ముందుకుసాగాలి. క్రమంగా పరిస్థితులు తప్పక అనుకూలిస్తాయి.

కన్య

(ఉత్తర 2, 3, 4, హస్త, చిత్త 1,2 సెప్టెంబర్ 15 అక్టోబర్ 14 మధ్య పుట్టిన వారికి)

మీరీవారంలో ముఖ్య కార్యక్రమాలు తలపెట్టుకున్నా వాటిని ఆదిసోమ వారాలలో ప్రారంభించేయత్నించడం మంచిది మిగతాదినాలు మీకంతగా అనుకూలించక పోవచ్చు. ప్రతివిషయంలోనూ కొంత శ్రమ తప్పని పరిస్థితి ఏర్పడుతుంది. వెంటనే పనులు మీకు అనుకూలతను ప్రదర్శించక పోవచ్చు అయినా మీరు వెనుకాడ నక్కరలేదు. సాధ్యమైనంతవరకు మీఆరోగ్యం విషయంలో శ్రద్ధవహిస్తూ ముందుకుసాగండి. కొలది ఆలస్యంగానైనా మీరు ఆశించిన సహకారం ఇతరుల నుండి లభిస్తుంది. మిమ్మల్ని మీ కార్యక్రమాలలోనూ విజయవంతుల్ని చేస్తుంది. ఆర్థికస్థితి ఈవారంలో మీకు సామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయగల్గుతుంది. ఖర్చులు బాగా హెచ్చుగా ఉండడంవల్ల ఏమాత్రమూ మిగుల్చుకొనే వీలు ఉండదు.

తుల

(చిత్త 3,4, స్వాతి విశాఖ 1,2,3అక్టోబర్ 15-నవంబరు 14 మధ్య పుట్టిన వారికి)

ఈ వారం గత వారం కంటె ఏకొంతయినా మెరుగుగానే ఉంటుందని చెప్పవచ్చు. మీరు తలపెట్టుకున్న పనులలో కొంతమేర ఆలస్యంగానైనా విజయం లభిస్తుంది. మీరు మీపై అధికారుల నుండి ఉన్నత స్థాయిగల వ్యక్తుల నుండి తప్పక లభిస్తుందని ఎదురు చూచిన సహాయంమీకు అందుబాటులోనికి రావడానికికొంతజాప్యం జరగవచ్చు అయినా మీరే మాత్రమూ వెనుకాడకుండా ముందుకుసాగడం అవసరం రాజకీయ నాయకులు తమ ప్రత్యర్థులవల్ల హాని కలుగకుండా తగు జాగ్రత్త వహించాలి. వాహనాలు నడిపేవారుమీమాత్రమూ తొందరపాటుతో వ్యవహరించరాదు. ఆర్థిక పరిస్థితి సంతృప్తినీయగలదిగానేఉంటుంది మీకు అవసరమైన డబ్బు ఎప్పటికప్పుడు మీ చేతికి అందుతూనే ఉంటుంది.

వృశ్చికం

(విశాఖ 3,4 అనూరాధ జ్యేష్ఠ నవంబరు 15-డిసెంబర్ 14 మధ్య పుట్టినవారికి):-

ఉద్యోగాలలో అభివృద్ధికై మీరు చేస్తున్న ప్రయత్నాలు సఫలం అవుతాయి ఈ విషయంలో మీకు ఉన్నత స్థాయిగల మిత్రుల సహాయ సహకారాలు తప్పక లభిస్తాయి. కాని మీ స్వయం కృషికే హెచ్చు ప్రాధాన్యత ఉంటుంది. అడగందే అమ్మ నాపెట్టదనే సామెత మీరుగుర్తించుకోవాలి. మీరు కోరుకొనే అభివృద్ధి సాధనకై మీరు నిర్విరామంగా కృషి చేయక తప్పదు. వృత్తి వ్యాపారాలలో ఏవోసమస్యలు ఎదురౌతూనే ఉంటాయి. కానిమీరు వాటిని సకాలంలో పరిష్కరించివేయగల్గుతారు. ఆర్థిక పరిస్థితి మీకు సంతృప్తినీయగలిగినదిగానే ఉంటుంది. మంగళ బుధవారాలలో మీకేవైనా శుభవార్తలందవచ్చు ప్రయాణాలు లభిస్తాయి.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1, డిసెంబరు 15 జనవరి 13 మధ్య పుట్టిన వారికి)

మీరుతలపెట్టుకున్న ముఖ్యమైనపనులు కొన్నిఅయినా శుక్ర శనివారాలలో విజయవంతం అవుతాయి. ఉన్నత స్థాయిగల వ్యక్తుల సహాయసహకారాలు మీకు లభిస్తూనే ఉంటాయి. కాని మీ ఆశయసిద్ధికై స్వయం కృషి చాలా హెచ్చుగానే అవసరం అవుతుంది. ఉద్యోగాలలో అభివృద్ధి కరమైన మార్పులు వస్తాయి. వృత్తి వ్యాపారాలలో లాభాలు హెచ్చుతాయి. కాని భాగస్వాములతో విభేదాలు వచ్చే సూచనలున్నాయి. ఆర్థిక పరిస్థితి సంతృప్తినీయగలదిగానే ఉంటుంది. ఖర్చులు హెచ్చుగానే ఉన్నా అంతకన్న మించిన ఆదాయ మార్గాలు ఏర్పడడంవల్ల మీ నిలువలు హెచ్చుతాయి. రాజకీయ నాయకులు ధైర్యంతో ముందుకుసాగుతూ సమాజంలో తమ పలుకుబడిని పెంచుకొనగల్గుతారు.

మకరం

(ఉత్తరాషాఢ, 2,3,4 శ్రవణం, ధనిష్ఠ 1,2 జనవరి 14 ఫిబ్రవరి 14 మధ్య పుట్టినవారికి)

మీ ఆర్థిక పరిస్థితి క్రమంగా మెరుగు అవుతుందని చెప్పవచ్చు. అది సోమవారాలలో మీ చేతికి అధికమైన మొత్తాలలో డబ్బు అందుతుంది. మీ కుటుంబమందలి వ్యక్తులకై మీరు విలువైన వస్త్రాలను కొనుగోలు చేస్తారు. స్థిరాస్తి సంపాదన ప్రయత్నాలు అనుకూల ఫలితాలనిస్తాయి. ఉద్యోగాలలో ఉన్నవారు క్రమంగా పని చేసి తమ పైఅధికారుల మెప్పును పొంద గల్గుతారు. వృత్తి వ్యాపారాలలో ఏవో సమస్యలు ఎదురౌతూనే ఉన్నా సమయానుకూలమైన నిర్ణయాలతో వాటిని సకాలంలో పరిష్కరించి వేయగల్గుతారు. మీ పిల్లలకు సంబంధించిన కార్యకలాపాలు మిమ్మల్ని ఈ వారంలో ఎక్కువగా ఆకర్షిస్తాయి. ప్రయాణాలు లాభిస్తాయి.

కుంభం

(ధనిష్ఠ3,4,శతభిషం, పూర్వాభాద్ర1,2,3 ఫిబ్రవరి15 మార్చి14 మధ్య పుట్టినవారికి)

మంగళ బుధవారాలు మాత్రమే మీకు అనుకూలమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయగల్గుతాయి. మిగతా దినాలలో మీ రెంతగా శ్రమించి పని చేసినా ఆశించిన ఫలితాలను సాధించే వీలుండదు. అనవసరమైన ఆలోచనలతో మనస్సును అందోళన పరచుకోవడంవల్ల ప్రయోజనంలేదు. కొన్ని పరిస్థితులు మనకు అనుకూలంగా లేకపోయినావాటితో రాజీపడి నిగ్రహంతో ముందుకుసాగడమేతెలివిగలవారి లక్షణం. ఏ విషయంలోనూ మూర్ఖంగా వ్యవహరించడం మంచిదికాదు. ధైర్య స్థైర్యాల మధ్య అభిప్రాయ భేదాలు చెలరేగకుండా నిగ్రహంతో వ్యవహరించడం అవసరం. ఆరోగ్యం లోపం కలుగకుండా తగు ముందు జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. ఆర్థికస్థితి అంతగా సంతృప్తినీయ లేక పోవచ్చు.

మీనం

(పూర్వాభాద్ర, 4 ఉత్తరాభాద్ర, రేవతి మార్చి 15 ఏప్రిల్ 14మధ్య పుట్టినవారికి)

ఈవారం పరిస్థితులు గతవారంకంటె మెరుగుగానే ఉంటాయని ఆశించవచ్చు. శ్రమకు ఫలితం దక్కుతుంది. మీఆర్థిక స్థితి మీకు సంతృప్తి నీయగల్గుతుంది. అయితే మీరు మీ ఆశయసాధనకై నిర్విరామంగా కృషిచేయక తప్పదు. ఉద్యోగాలలో అభివృద్ధికై ప్రయత్నించడానికి ఇది అనువైన సమయంకాదు. ఉన్న పరిస్థితులలో సాధ్యతలను క్రమంగా నిర్వర్తించడమే మీ అభివృద్ధికి కారణంకాగల్గుతుందని మీరు విశ్వసించడం అవసరం. శుక్ర శనివారాలలో మీరు తలపెట్టుకున్న కార్యక్రమాల చాలాభాగం విజయవంతం కాగల్గుతాయి. ఉన్నతస్థాయిగల వ్యక్తుల సహాయ సహకారాలు కూడా లభిస్తాయి. ప్రయాణాలు లాభిస్తాయి.

అముదం పైరుకు దాసరిపురుగు

హైదరాబాద్ జిల్లాలో అముదపుపైరు మీద దాసరి పురుగునివారణకు డ్రాక్టర్ మీద అమర్చబడిన స్ప్రేయర్‌తోమందులు వల్లటానికి అగ్రోఇండస్ట్రీస్ కార్పొరేషన్ ద్వారా ఏర్పాటుచేసుకోవచ్చు. అందుకుగాను మందు వల్లటానికి అయ్యేఖర్చు ఎకరానికి అయిదు రూపాయలలో మూడు రూపాయలు ప్రభుత్వం భరిస్తుంది. మిగతా రెండు రూపాయలు రైతులు భరించవలసి ఉంటుంది. అందుకు కావలసిన మందుల ఖర్చులు రైతులే భరించాలి. నీరు అందించటానికి ఇతరఅవసరాలకు అవసరమయ్యే కూలీలను కూడా రైతులు ఏర్పాటు చేసుకోవాలి. ఈ విధంగా ఒక్కొక్క గ్రామంలో నూట యాభై నుంచి రెండువందల ఎకరాల విస్తీర్ణంలో మందులు వల్లటానికి రైతులు ఉమ్మడిగా ముందుకువచ్చినట్లయితే ఎకరానికి రెండురూపాయలచొప్పున ముందుగా వారి బ్లాకు డెవలప్‌మెంట్ ఆఫీసర్‌గారికి చెల్లించి. మందువల్లించుకోవలసిన పొలాల విస్తీర్ణం. వాటి సర్వే నెంబర్లు మొదలయినవి ఇచ్చినట్లయితే అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ వారిచే ఆముదపుపైరుమీద డ్రాక్టర్‌మీద అమర్చబడిన స్ప్రేయర్‌తో మందులు చల్లించడానికి ఏర్పాటుచేయటానికి అవకాశముంటుంది. ఒక స్ప్రేయర్‌తో ఒక రోజులో ముప్పైనుంచి నలభై అయిదు ఎకరాలలో మందులు వల్లటానికి వీలువుంటుంది.

మాగి తొన్నును వేసినచోట్ల ఎకరానికి నాలుగు, ఐదు, కేజీల వరకు పితనంపుతుంది. మాగి తొన్నును వేయటానికి సంకరజాతి రకాలు గాని లేదా ఇతర అధికదిగుబడినిచ్చే రకాలను మాత్రమే వేసుకోవాలి. ఈ విధంగా కొంతెఎక్కువగా పితనాన్ని వినియోగించటం వల్ల ఆ తరువాత అవసరాన్ని బట్టి పొలంలోని మొక్కలను సర్దిన చేసుకోవచ్చు.

ఏరి పైరుమీద టాటాకు తెగులు పట్టిన ప్రాంతాలలో ఎకరానికి ఏడు కేజీల ఏడి శాతం బి.హెచ్.సి. పౌడరు పదిరోజుల వ్యవధిలో రెండు సార్లు పొలంమీద చల్లగాని లేదా యాభై శాతం మలాథియాన్ ఎకరానికి ఐదువందల మిల్లీలీటర్లు గాని యాభై శాతం సెంట్రోథియాన్ ఎకరానికి మూడువందల మిల్లీలీటర్లుగాని నీటిలోకలిపి చల్లి నివారించవచ్చు.

ఉచిత బహుమతి

ఆఫర్‌ను వినియోగించుకోండి.

డిస్ట్రిబ్యూటర్లు :
పెస్ట్‌కంట్రోల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్
6-1-1070/1, లకిడీ-కా-పూల్, రాజ్‌భవన్‌రోడ్, హైదరాబాద్



వంటి పిల్లలకు దగ్గు మలబద్ధకము అజీర్ణము జలుబు కడుపునొప్పి ఉబ్బసము వంటి బాధలను నివారించుటకు సరియైన మందు అన్ని చోట్ల దొరుకును ధర 0-45 పైసలు

పొలం పనులు

(4వ పేజీ తరువాయి)

శాతం మిథైల్ డెమిటాన్‌నుగాని, ఇమిడ్రాక్లోప్రిడ్ నూటయాభై మిల్లీలీటర్లకు మిడ్పుఅయిదుశాతం ఎండోసల్ఫాన్ గాని లేదా ఇరవై శాతం ఎడ్రిన్‌గాని నాలుగు వందలయాభై మిల్లీలీటర్లనుకలిపి. దీనిని నీటిలోకలిపిపైరుమీద చల్లాలి.

అధిక వర్షాలవల్ల పరిసాలలో ఎక్కువగా నీరు నిలిచి ఉండవచ్చు. పరిపైరును నాటిన యాభై ఐదు రోజుల వరకూ అంటే పైరు దుబ్బుచేసే కాలంలో రెండు అంగుళాల లోతుకుమించి నీరు వుండకూడదు. కనుక అధికంగా వున్న నీటిని వీలైనంత వరకు బయటికి పంపే ఏర్పాటు చేసుకోవాలి.

ఇప్పుడు ప్రాథమిక తిరగుడు పువ్వు పైరును వేసుకొనే రైతులు ఇ.సి.ఆరువై ఎనిమిది వేల నాలుగు వందలబద్దాలుగు ఇ.సి.ఇఆరువై ఎనిమిది వేల నాలుగు వందల పదిహేను సన్‌కాస్ వంటి అధిక దిగుబడి రకాలను వేసుకుంటే లాభదాయకంగా వుంటుంది.

మాగి తొన్నును ఇంకా వితనలసిన చోట్ల అధిక దిగుబడి రకాలను వినియోగించి వితనం పూర్తి చేయాలి.

వరి పైరులో జింకు ధాతులోపం కన్పించినట్లయితే. దీనిని సరిదిద్దటానికి ఆరకిలో జింక్ సల్ఫేట్‌ను రెండువందల యాభై లీటర్ల నీటిలోకలిపి ఎకరం పైరు మీద చల్లాలి. అవసరాన్నిబట్టి ఎనిమిది పది రోజుల వ్యవధిలో మూడు నాలుగు సార్లు చల్లాల్సివుంటుంది.పైరులోపొట్టదశలోనే నాటిన ముప్పై నలభై అయిదు రోజుల లోపల హెక్టారుకు యాభై కేజీల చొప్పున భాస్వరాన్ని నూటిఎరువుగాగాని. మిశ్రమ ఎరువుగాగానివేసి ఈ లోపాన్ని సరిదిద్దవచ్చు. అయితే ఈ ఎరువును ఎంతముందుగా వేస్తుంటేఅంతమంచిది.

చెరకు తోట్లలో నీరు నిల్వవుండకుండా మురుగు నీటిని ఎప్పటికప్పుడు తీసివేయాలి. ఆముదంపెరు నాశనముచేసే దాసరి పురుగు నివారణకు పురుగు చిన్నదిగా వున్నప్పుడు పదిశాతంబి.హెచ్.సి.పౌడినిగాని, పదిశాతం డి.డి.టి. పౌడినిగాని ఎకరానికి ఎది కేజీన చొప్పున చల్లితే పరిపోతుంది. పురుగు బాగా ఎదిగిన దశలో జర వెశాతంఎండ్రిన్‌ను ఎకరానికి నాలుగు వందల యాభై మిల్లీలీటర్లను గాని లేదా యాభై శాతం పెంథియాన్‌ను ఎకరానికి మూడువందల మిల్లీ లీటర్లనుగాని నీటిలో కలిపి మొక్కలు పూర్తిగా తడిసేట్లుగా చల్లి దీనిని నివారించాలి.

హైదరాబాద్ చుట్టుప్రక్కల ప్రాంతాల్లో పక్ష పంట వేసిన చోట్ల ఈ పంట కోత కాగానే రెండవ పంటగా లోతైన కంద గల భూముల్లో అయితే తమను పైరును వేసుకోవచ్చు. అదే ఒక మాదిరి లోతైన భూముల్లో అయితే ఆలచంద అంటే బొబ్బర్లను గాని మినుములను గాని వేసుకోవచ్చు. పక్ష పంటకోతలు మరి కొంత ఆలస్యమయ్యే చోట్ల ఆ ప్రాంతాల్లో ఉలవను వేసుకోవచ్చు.

మాగు తొన్న వేయవలసిన చోట్ల తక్కువ దిగుబడినిచ్చే సామాలుదేశవాళీ రకాలకు బదులు అధిక దిగుబడి నిచ్చే సి. యస్. హెచ్-ఒకటి, సి.యస్. హెచ్-ఐదు, సి.యస్.హెచ్-ఆరు, సి. యస్.వి-మూడు, సి.యస్.వి-నాలుగు,సి. యస్.వి. రెండు, సి.యస్.వి-ఇదు, సి. యస్.వి-ఒకటి సి.యస్.వి-ఏడు రకాలను వేసుకోవడం లాభదాయకంగా వుంటుంది

ఇదీ సినిమా కథే

(3వ పేజీ తరువాయి)

ప్రేమముఖ వటిని కలిసికొని, ఆమెకు తన గ్రంథం అంకితమిస్తానని వల్లి పెయ్యమని కోరాడు ఆమె. "పోయిరారా. తిరుపతి" అని పాటపాడించింది తన పెళ్ళి టీచేత.

సుబ్బారావు పట్టువిడిచిని విక్రమార్కునిలా కాపుంద ఇంటికొచ్చేశాడు శ్రీమతి కొన్నాళ్లు మాట్లాడలేదు. సుబ్బారావు సినిమాలు చూడటం మాత్రం మానలేదు. కాని తెలుగు సినిమాలు అంతగాచూడటంలేదు. చూసినా 'పరమచెత' అంటున్నాడు. ఒకప్పుడు పొగిడినవాళ్ళనందర్నీ "బోగస్" నటులు అంటున్నాడు. ఆ ఈరివాళ్లకు సుబ్బారావు ప్రస్తుత "పాలసీ" ఏ మాత్రం అర్థంకాలేదు. (ఈ కథవల్ల కలిగే ప్రయోజనం, కాలక్షేపం! నీతి మీరే నిర్ణయించుకోవాలి. తప్పదుమరి ఎందుకంటే మన తెలుగునాడులో చాలామంది సుబ్బారావు అన్నారుగా!)

3 బ్యాండ్ ట్రాన్సిస్టర్లు
రు. 25/-లకు మాత్రమే

గ్యారంటీ ఇవ్వబడును. మరియు ఇతర అధునాతన మరియు డీసెంట్ సామానాలు లభించును.

క్రొత్తవాడు క్రొత్తగా కంపెనీలచే నిర్లక్ష్యంపబడిన తక్కువ ధరకు

తవ
(రేడియో హోల్‌సేల్ డీలరు)
ట్రూప్‌బజార్ లేడీస్‌టాకీస్, హైదరాబాదు
గమనిక:- గ్యారంటీతో నేపథ్యంలగు పని వారిచే రేడియో మరియు ట్రాన్సిస్టర్లు మరమ్మతు చేయబడును.

(Khan & Sons)

యూనివర్సల్ సేల్స్ ప్రైవేట్ లిమిటెడ్
నాంపల్లి సేమన్‌రోడ్, హైదరాబాదు ఫోను: 44654
ప్లైవుడ్ * డెకొలాం * బ్లాక్‌బోర్డు
పికల్‌బోర్డు * హార్డ్‌బోర్డు
మరియు అడ్‌హెసివ్ డీలర్లు
హున్సూర్ ప్లైవుడ్ వర్క్స్ (పి) లిమిటెడ్
హున్సూర్ డిస్ట్రిబ్యూటర్లు

హెడ్ పంచ్ ఆపరేటర్లు/
వెరిఫైయర్ల రిక్రూట్‌మెంట్

మఫత్‌లాల్ సర్వీసెస్ లిమిటెడ్‌వారికి హైదరాబాద్‌లో హెడ్‌పంచ్ ఆపరేటర్లు మరియు వెరిఫైయర్లు కావలెను. ఉద్యోగం శాశ్వతమైనది. 1975 నివంబరునుండి ప్రారంభింపబడి ఆరునుండి తొమ్మిది నెలలపాటు ఉంటుంది. హెడ్‌పంచ్ ఆపరేటర్లు/వెరిఫైయర్లు పీసరేట్ బేసిస్‌పై చెల్లింపబడును.

హెడ్ పంచింగ్/వెరిఫైయింగ్‌లో అనుభవంగల వ్యక్తులు తమ దరఖాస్తులను పదిరోజులలోగా క్రింది చిరునామాకు అందచేయండి.

ది మేనేజర్
ఇ. డి. పి. డివిజన్
మఫత్‌లాల్ సర్వీసెస్ లిమిటెడ్
మఫత్‌లాల్ సెంటర్
నారీమన్ పాయింట్
బొంబాయి-400021

ఇతరులు తమ నాణ్యత స్థాయిని కొనసాగించడం శ్రమపడుతూ వుంటే...

...మేము క్రొత్త నాణ్యతను నెలకొల్పుతున్నాం.

మెరీ స్కాట్ విస్కీ

మాల్టు చేర్చబడి ఉత్కృష్టమయిన పాళ్ళతో సిద్ధంగా వుంది.

ఇహ ఊహలో తనివి చెందే అవసరం లేకుండా వాస్తవంగా ఒక గొప్ప విస్కీ ఇప్పుడు లభిస్తుంది. కల నిజమవుతోంది.
అవసరంలో అవధులు చేరుకోడానికి అత్యుత్తమంగా తయారు చేసిన పాటలేని విస్కీ కాబట్టి ఉల్లాసంతో ఉత్సాహంగుండి!

మోహన్ మీకిన్ బ్రూయిరీస్ లిమిటెడ్,
స్థాపితం 1855